# కరెంట్ అఫైర్స్

## జాతీయం

**1.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) ప్రైవేట్ రంగంలోని 14 వాణిజ్య బ్యాంకులను జాతీయం చేస్తూ 1969 జులై 19న అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తాజాగా యాభై ఏళ్లు పూర్తయ్యాయి.

బి) అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్ ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించారు. పెద్ద బ్యాంకులను స్వాధీనం చేసుకున్నంత మాత్రాన ప్రయోజనమేమీ ఉండదన్నారు. అయినా ఇందిరాగాంధీ ఆర్డినెన్స్ జారీ చేయడంతో బ్యాంకుల జాతీయీకరణ కార్యరూపం దాల్చింది.

సి) మలిదశ జాతీయీకరణ 1980లో జరిగింది. అప్పుడు ఆరు ప్రైవేట్ బ్యాంకులను జాతీయం చేశారు. న్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియాను 1993లో పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో విలీనం చేశారు.

డి) 2019 ఏప్రిల్ 1న నుంచి విజయా బ్యాంక్, దేనా బ్యాంకులు బ్యాంక్ ఆఫ్ బరోడాలో విలీనం అయ్యాయి. దీంతో ఎస్‌బీఐని మినహాయిస్తే మిగిలిన ప్రభుత్వ రంగ బ్యాంకుల సంఖ్య 17కు పరిమితమైంది. ఈ 17లో 10 ప్రభుత్వరంగ బ్యాంకులను నాలుగింటిగా విలీనం చేయనున్నట్లు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆగస్టు 30న ప్రకటించారు. దీంతో ప్రభుత్వరంగ బ్యాంకుల సంఖ్య ఎస్‌బీఐతో కలిపి 12కి తగ్గనుంది.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ

**2.** కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం కాలవ్యవధిని ఎప్పటివరకు పొడిగించింది? (2017 నవంబరు 27న ఎన్.కె. సింగ్ నేతృత్వంలో ఏర్పాటైన 15వ ఆర్థిక సంఘం కాలపరిమితి ఈ ఏడాది అక్టోబరు 30తో ముగియనుంది. రాష్ట్రాలకు కేంద్రం ఐదేళ్లపాటు నిధుల పంపిణీ కార్యక్రమాన్ని 2020 ఏప్రిల్ 1న మొదలు పెడుతుండగా, దీనికి 15వ ఆర్థిక సంఘం సూచనలు చేయాల్సి ఉంది. రక్షణ, అంతర్గత భద్రతల కోసం నిధులకు సంబంధించి కూడా సలహాలు ఇవ్వాల్సి ఉంది. ఈ మొత్తం ఒక నివేదిక రూపంలో కేంద్రానికి సంఘం సమర్పించనుంది. ఈ నేపథ్యంలో కేంద్రం ఆర్థిక సంఘం కాలవ్యవధిని పెంచింది.)

1) 2019 నవంబరు 30 2) 2019 డిసెంబరు 30

3) 2020 జనవరి 30 4) 2020 ఫిబ్రవరి 29

**3.** ఐక్యరాజ్య సమితి ఆర్థిక సామాజిక వ్యవహారాల విభాగం ఇటీవల వెలువరించిన అంచనాల ప్రకారం ఏ సంవత్సరం నాటికి భారత్ ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశంగా ఆవిర్భవించనుంది?

1) 2027 2) 2030 3) 2037 4) 2040

**4.** జమ్ముకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తున్న రాజ్యాంగంలోని 370వ అధికరణం ఏ రోజు నుంచి రద్దయినట్లు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధికారిక ఉత్తర్వులు జారీచేశారు?

1) 2019 ఆగస్టు 5 2) 2019 ఆగస్టు 6 3) 2019 ఆగస్టు 7 4) 2019 ఆగస్టు 8

**జవాబులు:** 1-4 2-1 3-1 4-2

## అంతర్జాతీయం

**1.** అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా తమ తదుపరి అంతరిక్ష పంట ప్రాజెక్టుగా దేన్ని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో పండించాలని నిర్ణయించింది? (వీటిని ఈ ఏడాది నవంబరు వచ్చే ఏడాది జనవరి మధ్య ఐఎస్ఎస్‌లోకి పంపనున్నారు. అంతరిక్షంలో ఆకుకూరలు, కూరగాయలు పెంచడం కొత్తేంకాదు. సోవియట్ 'శాల్యూట్ 7' అంతరిక్ష నౌక వ్యోమగాములు 1982లోనే తొలిసారి ఆవ జాతికి చెందిన అరబిడోప్సిస్ మొక్కను రోదసిలో పెంచారు. ఆ తర్వాత క్యాబేజీ, ముల్లంగి లాంటి మొక్కలనూ పెంచారు.)

1) చిల్లీపెప్పర్ (మిరప) 2) బంగాళాదుంప 3) పొద్దు తిరుగుడు 4) అన్నీ

**2.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) ఐక్యరాజ్య సమితి ప్రత్యేక విభాగమైన యునెస్కో (ఐరాస విద్య, శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ) ప్రపంచ వారసత్వ కమిటీ 2019 సంవత్సరానికిగాను ప్రపంచ వారసత్వ జాబితాలో 29 చారిత్రక, సహజసిద్ధమైన ప్రదేశాలు, కట్టడాలు, మానవ నిర్మితాలను చేర్చింది.

బి) 2019 జూన్ 30 నుంచి జులై 10 వరకు అజర్ బైజాన్ రాజధాని బాకులో జరిగిన యునెస్కో 43వ సదస్సులో ఈ నిర్ణయం తీసుకున్నారు.

సి) ఇప్పటివరకు యునెస్కో 167 దేశాలకు చెందిన 1,121 ప్రాంతాలను వారసత్వ ప్రదేశాలుగా గుర్తించింది.

డి) భారతదేశంలో వారసత్వ గుర్తింపు పొందిన ప్రాంతాలు ఇప్పటివరకు 37 ఉండగా తాజా 2019 జాబితాలో పింక్‌సిటీగా గుర్తింపుపొందిన జైపూర్(రాజస్థాన్ రాజధాని)కు చోటు లభించడంతో వీటి సంఖ్య 38కి చేరింది.

1) ఎ, బి మాత్రమే 2) ఎ, సి మాత్రమే 3) ఎ, డి మాత్రమే 4) అన్నీ

**3.** ఐక్యరాజ్య సమితికి చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏవో) నూతన డైరెక్టర్ జనరల్‌గా 2019 ఆగస్టు 1న ఎవరు బాధ్యతలు స్వీకరించారు? (చైనా వ్యవసాయ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అయిన ఈయన ఎఫ్ఏవోకు 9వ డైరెక్టర్ జనరల్. నాలుగేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. 1945 అక్టోబరు 16న ఎఫ్ఏవోను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఏటా అక్టోబరు 16ను ప్రపంచ ఆహార దినోత్సవంగా నిర్వహిస్తారు.)

1) జాంగ్ జినన్ 2) హే లిఫెంగ్ 3) క్యూ డోంగ్యూ 4) వీ ఫెంగ్హే

**4.** అంతర్జాతీయ క్రికెట్‌కు ఇటీవల వీడ్కోలు పలికిన హషీమ్ ఆమ్లా ఏ దేశ క్రికెటర్? (టెస్టుల్లో ఈ దేశం తరపున ట్రిపుల్ సెంచరీ సాధించిన ఏకైక క్రికెటర్ ఆమ్లానే)

1) ఆస్ట్రేలియా 2) దక్షిణాఫ్రికా 3) ఇంగ్లండ్ 4) పాకిస్థాన్

**5.** బోరిస్ జాన్సన్ ఏ దేశ ప్రధానమంత్రిగా నియమితులయ్యారు?

1) బ్రిటన్ 2) ఆస్ట్రేలియా 3) న్యూజిలాండ్ 4) రష్యా

**జవాబులు:** 1-1 2-4 3-3 4-2 5-1

## రాష్ట్రీయం

**1.** ఏ దేశంలో బాగా ప్రాచుర్యం పొందిన అకిర మియవాకి అనే సాంకేతికతతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఖాళీ ప్రదేశాలన్నింటినీ దట్టమైన అరణ్యంగా మార్చేందుకు జీహెచ్ఎంసీ శ్రీకారం చుట్టింది?

1) చైనా 2) జపాన్ 3) సింగపూర్ 4) ఇజ్రాయెల్

**2.** తెలంగాణ చేనేత సహకార సంస్థ టెస్కో తొలి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (రాష్ట్ర విభజన అనంతరం ఆప్కో నుంచి విడిపోయి టెస్కో అవతరించింది.)

1) దాసు సురేష్ 2) కటారి అనిల్‌కుమార్

3) చింత ప్రభాకర్ 4) చౌతా సుబ్రహ్మణ్యం

**3.** తమిళనాడులోని ఎరోడ్‌లో జరిగిన అండర్-15 జాతీయ చెస్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం నెగ్గిన తెలంగాణ క్రీడాకారుడు? (ఈ విజయంతో ఈ క్రీడాకారుడు ఆసియా యూత్ ఛాంపియన్‌షిప్‌తో పాటు వరల్డ్, కామన్వెల్త్ చెస్ ఛాంపియన్‌షిప్‌కు భారత్ తరపున ఆడేందుకు అర్హత సాధించాడు.)

1) రాజా రిత్విక్ 2) కుశాగ్ర మోహన్ 3) ఇరిగేసి అర్జున్ 4) అజయ్ కార్తికేయన్

**4.** దేవాలయాల నామినేటెడ్ పోస్టుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఎంత శాతం కేటాయించేందుకు అనుగుణంగా 1987 హిందూ ధార్మిక సంస్థలు, దేవాదాయ చట్ట సవరణకు సంబంధించిన ముసాయిదా బిల్లుకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆమోదం తెలిపింది?

1) 30% 2) 40% 3) 50% 4) 60%

www.eenadupratibha.net

**5.** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఎన్ని యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది?

1) 50 యూనిట్లు 2) 100 యూనిట్లు 3) 150 యూనిట్లు 4) 200 యూనిట్లు

**6.** సూక్ష్మ, చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమలకు ఊరట కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన కొత్త పథకం? (ఈ పథకం కింద జిల్లాలవారీగా 86 వేల సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఆదుకునేలా రూ.4 వేల కోట్లతో రుణాలను వన్‌టైం రీస్ట్రక్చర్ చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.)

1) జగనన్న నవోదయం 2) జగనన్న మహోదయం

3) వైఎస్సార్ మహోదయం 4) వైఎస్సార్ నవోదయం

**7.** ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?

1) జేఎస్వీ ప్రసాద్ 2) చల్లా మధుసూదన్ రెడ్డి

3) నూకల గంగాధర్ రెడ్డి 4) మేకల సారంగపాణి

**జవాబులు:** 1-2 2-3 3-1 4-3 5-4 6-4 7-2

## ఇతరాలు

**1.** రూ.8 కోట్లతో ఏర్పాటుచేసిన అత్యాధునిక జన్యుక్రమ నమోదు యంత్రాన్ని 2019 జులై 20న కేంద్ర ఆరోగ్య, శాస్త్ర, సాంకేతిక శాఖమంత్రి హర్షవర్ధన్ ఏ నగరంలోని సీసీఎంబీలో ప్రారంభించారు? (జన్యుపరమైన వ్యాధుల మూలాలు తెలుసుకునేందుకు ఈ కొత్తతరం సీక్వెన్సింగ్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చారు. కేవలం 8 నిమిషాల వ్యవధిలో 80 వేల కణాల జన్యువుల ప్రవర్తన తీరును బార్‌కోడింగ్ విధానాల్లో గుర్తించే సామర్థ్యం దీనికి ఉంది.)

1) విశాఖపట్నం 2) బెంగళూరు 3) హైదరాబాద్ 4) తిరువనంతపురం

**2.** ఆంగ్లంతోపాటు 9 భారతీయ భాషల్లో తీర్పు ప్రతులను సుప్రీంకోర్టు ఏ రోజున తొలిసారిగా తన వెబ్‌సైట్‌లో పొందుపరిచింది? (తెలుగు సహా హిందీ, అస్సామీ, కన్నడ, కశ్మీరీ, మరాఠీ, ఒడియా, తమిళం, బెంగాలీ భాషలకు చెందిన 114 తీర్పు ప్రతులను అందుబాటులో ఉంచింది.)

1) 2019 మే 21 2) 2019 జూన్ 21 3) 2019 జులై 21 4) 2019 ఆగస్టు 21

**3.** 'భారతీయ ఎగుమతులు: తదుపరి పథం - ఉత్పత్తులు - దేశాలు' పేరిట సీఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య) ఇటీవల విడుదల చేసిన రిసెర్చ్ పేపర్‌లో పడిపోయిన దేశీయ ఎగుమతులను తిరిగి నిలబెట్టేందుకు సీఐఐ ఎన్ని ఉత్పత్తులను గుర్తించింది.

1) 11 2) 21 3) 31 4) 41

**4.** ఏ దేశానికి చెందిన ఆటోమొబైల్ దిగ్గజం కియా మోటార్స్ భారత్‌లో తమ తొలి కారు సెల్టోస్‌ను 2019 ఆగస్టు 8న ఆవిష్కరించింది?

1) జపాన్ 2) దక్షిణ కొరియా 3) చైనా 4) సింగపూర్

**జవాబులు:** 1-3 2-3 3-3 4-2

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net